# మండలంలోని ప్రధాన గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు : ఎస్ఐ శంకర్

**బొంరాస్‌పేట్, నవంబర్ 14ప్రభాతవార్త**

మండల కేంద్రంతో పాటు ప్రధాన గ్రామాల్లో సీసీ కెమోరాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్సై శంకర్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతు ఒక్క సీసీ కెమోరా వంద మంది పోలీసులతో సమానమన్నారు. నేరాల నియంత్రణతో పాటు చోరీల సంఘటన తదితర అంశాలపై సీసీ కెమోరాలు ఎంతో ఉపయోగపడుతాయని అన్నారు. అందులో భాగంగా మండల కేంద్రంలోని బొంరాస్ పేట్‌తో పాటు మండల పరిధిలోని తుంకిమెట్ల, రేగడిమైలారం, ఎకె ్కపల్లి, వడిచర్ల, మహంతిపూర్ తదితర గ్రామాల్లో సీసీ కెమోరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

# పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి

## - తాండూరు ఎన్నికల అధికారి శ్రీనివాస్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల అధికారి శ్రీనివాస్‌రావు.

**తాండూరు, నవంబరు 14, ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాల ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని తాండూరు ఆర్డీఓ, ఎన్నికల అధికారి శ్రీనివాస్‌రావు తెలిపారు. మంగళవారం తాండూరు ఆర్డీఓ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్‌రావు నియోజకవర్గ సెక్టోరల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఓ మాట్లాడుతూ.. ఎన్నికల విధుల నిర్వాహణలె సెక్టోరల్ అధికారులు జాగ్రత్తలు వహించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన కనీస సదుపాయాలు కల్పించాలని సూచించారు. బీఎల్ఓలు పోల్ చిట్టీలు ప్రతి ఓటరుకు అందించేలా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల నిబంధనలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ మహేష్గౌడ్, ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా రాజకీయ పార్టీలు వ్యవహరించాలి

## -జిల్లా ఎన్నికల పరిశీలకులు



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎన్నికల పరిశీలకులు రాజకీయ పార్టీల నాయకులు సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 14, ప్రభాతవార్త**

ఎన్నికల నిబంధనలకు అనుగుణంగ రాజకీయ పార్టీలు వ్యవరించాల్సిన అవసరం ఉందని జిల్లా ఎన్నికల పరిశీలకులు సూచించారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎన్నికల పరిశీలకులు ఎస్‌కె జైన్, పూర్వా గార్గ్, అమనిమిట్టల్, వ్యయపరిశీలకులు ప్రేమ్‌ప్రకాశ్ మీనా, నాగే బాలాసాహెబ్ బాపూరావు, జిల్లా పోలీస్ అబ్జర్వర్ నేహాయాదవ్, జిల్లా అదన పు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ ఆ ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు 2023 ఎన్నికల నియ మావళి ప్రకారం రాజకీయ పార్టీలు, సభలు, అనుమతులకు ఇతర కార్యకలాపాల కోసం వచ్చె ధరఖాస్తులను ఎన్నికల నియమావళికి లోబడి అనుమతులు మంజూరు చేస్తుందని అన్నారు. సువిధ యాప్ ద్వారా ఎన్నికల ప్రచార సభల కు, సమావేశాలకు సువిధలో లాగిన్ అయితే నిబంధనలకు లోబడి వెంటనే అనుమతులు మంజూరు వస్తుందన్నారు. అభ్యర్థుల ఎన్నికల ఖర్చు కూడ రూ. 40లక్షలకు దాట కూడదని అన్నారు. అన్ని రకాల రికార్డులు, రిజిష్టర్లు మెయిం టన్ చేయాలన్నారు. ఎవరికైన ఏమైనా ఇబ్బందులు ఉంటే తమను సంప్రదిం చవచ్చని అన్నారు. ఎన్నికల నిబంధనలు మాత్రం తప్పకుండ పాటించాలన్నా రు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు, ప్రతినిధులు పలువురు సమావేశంలో పరిశీలకుల దృష్టికి తీసుకవచ్చారు. వీటిపై ప్రత్యేకంగ దృష్టిసారి స్తామన్నారు. ఈ సమావేశంలో వారితో పాటు జిల్లా అదనపు కలెక్టర్ విజయేం దర్‌రెడ్డి, ఎన్నికల అధికారులు, జిల్లాలోని గుర్తింపు పొందిన ఆయా రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు. జిల్లాలోని ఐదు నియోజకవ ర్గాలకు సంబంధించిన ఎన్నికల పరిశీలకులు, వ్యవయపరిశీలకు, పోలీస్ పరిశీలకులు, అధికారుల వివరాలు ఇలా ఉన్నాయి..మేడ్చల్‌కు ఎస్‌కె జైన్ (7337047775), మల్కాజ్‌గిరి, ఉప్పల్‌కు పూర్వాగార్గ్ (7337047776), కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లికి అమీన్‌మిట్టల్ (7337047778)లు పరిశీలకులుగ ఉన్నారు. మేడ్చల్, మల్కాజ్‌గిరి, ఉప్పల్‌కు ప్రేమ్‌ప్రకాశ్ మీనా (7337047 773), కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లికి నాగే బాలాసాహెబ్ బాపూరావు (7333047774), జిల్లా పోలీస్ పరిశీలకులు నేహాయాదవ్ (7337209990) కలెక్టరే ట్‌లోని ఎఫ్-26లో ఉదయం 10.30నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు అందుబాటులో ఉంటారు. ఎస్‌కె జైన్ మేడ్చల్ పరిశీలకులను మేడ్చల్ రిటర్నిం గ్ ఆఫీస్‌లో ప్రతి రోజు మధ్యాహ్నం 12గంటల నుంచి1 మధ్యాహ్నం వరకు, ఉప్పల్, మల్కాజ్‌గిరి నియోజకవర్గాల పరిశీలకులు పూర్వాగార్గ్‌ను జిల్లా కలెక్టరేట్‌లోని మొదటి అంతస్తులో ఎఫ్-26లో ప్రతి రోజు సాయంత్రం 4నుంచి 5గంటల వరకు అందుబాటులో ఉంటారని కలవవచ్చని అన్నారు. కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లికి పరిశీలకులు అమీన్‌మిట్టల్‌ను ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓపన్ ఇన్‌ఫర్‌మేషన్ ప్రగతినగర్‌లో ప్రతి రోజు సాయంత్రం 4నుంచి 5గం టల వరకు ఉంటారని కలవవచ్చన్నారు. అలాగే వ్యయ పరిశీలకులు ప్రేమ్ ప్రకాశ్‌మీనా కలెక్టరేట్‌లోని ఎఫ్-26లో ప్రతి రోజు మధ్యాహ్నం 12నుంచి1గంట వరకు ఉంటారని నేరుగా కలుస్తారన్నారు. పరిశీలకులు బాలాసాహెబ్ బాపూ రావు ఇండియన్ నేషన్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్‌మేషన్ ప్రగతినగర్‌లో ప్రతి రోజు మధ్యాహ్నం 12గంటల నుంచి 1గంట వరకు ఉంటారని నేరుగ కలవవచ్చన్నారు.

# డీఎస్పీ కరుణాసాగర్ ఆధ్వర్యంలో పోలీసుల కవాతు



బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో పోలీసుల కవాతు

**బొంరాస్‌పేట్, నవంబర్ 14ప్రభాతవార్త**

రాబోయే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణకై పరిగి డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి అద్వర్యంలో కేంద్ర పోలీసు ప్రత్యేక బలగాలతో బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతు ప్రజలు రాబోయే ఎన్నికల్లో ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా, ప్రలోభాలకు లొంగకుండా ప్రజాస్వామ్యయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. అందుకు వారి భద్రతగా పోలీసులు తామున్నామని సురక్షిత భావన కలిగించేందుకే కవాతు ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో సీఐ రాములు, ఎస్సై శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆనంద్‌కు ఘన స్వాగతం పలికిన మదన్‌పల్లి గ్రామస్తులు

- -బతుకమ్మ, పోతురాజుల ఆటాపాటలతో స్వాగతం
- -అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పిస్తాం
- -కాంగ్రెస్ వారికి ఓట్లు అడిగే హక్కు లేదు
- -బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్



స్థానిక నాయకులతో కలిసి చిందేస్తున్న మెతుకు ఆనంద్

**వికారాబాద్, నవంబర్ 14, ప్రభాతవార్త:**

బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ కు మదన్‌పల్లి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. బతుకమ్మ ఆటపాటలతో మహిళలు పూలు చల్లుతూ ఆనంద్‌కు స్వాగతం పలుకగా, పోతురాజుల ఆటపాటలతో స్థానిక నాయకులు స్వాగతం పలికి బ్రహ్మరథం పలికారు. మంగళవారం వికారాబాద్ మండల పరిధిలోని సిద్ధలూరు, మదన్‌పల్లి తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మదనపల్లి గ్రామంలోని ప్రజలు మెతుకు ఆనంద్ రాకను పురస్కరించుకుని ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పాలనలో ఆడపడుచులు తాగు నీటి కష్టాలు చవి చూశారని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మిషన్ భగీరథతో నీటి కష్టం అనేది లేకుండా చేసిన వ్యక్తి సీఎం కేసీఆర్ అని అన్నారు. నీటి కష్టాలు ఉన్న గ్రామాలకు అడపిల్లను ఇచ్చి పెండ్లి చేసేందుకు సుముఖత చూపేవారు కాదని ఆయన గుర్తు చేశారు. కేసీఆర్ చేపట్టిన మిషన్ భగీరథ తో ఎంచక్కా ఇంటి వద్దనే కొళాయి నీళ్ళు వస్తున్నాయని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భూమి లేని నిరుపేదలకు భూములు ఇవ్వడం జరిగిందని, త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వదిస్తే అసైన్డ్ భూములు పొందిన వారికి యాజమాన్య హక్కు కల్పించనున్నట్లు తెలిపారు. రూ.2 వేల పింఛన్ ను 5 వేలకు, వికలాంగ పింఛన్‌ను 6 వేలకు పెంచనున్నట్లు పేర్కొన్నారు. రేషన్ కార్డు ఉన్న లబ్దిదారులకు రూ.5 లక్షల భీమాను ఇవ్వనున్నట్లు తెలిపారు. నిరుపేద ఓసీ బిడ్డల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 119 గురుకులాలు ఏర్పాటు చేసేందుకు కేసీఆర్ సంకల్పించారని ఆయన పేర్కొన్నారు. వంటింటి అవసరాలకు రూ.400కే గ్యాస్ సిలిండర్ అందించనున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి చేపట్టాక రైతుబంధు 16 వేలకు పెంచనున్నట్లు పేర్కొన్నారు. గతంలో ఇక్కడ గెలిచిన నాయకుల నిర్లక్ష్యంతో మన ప్రాంతం వె ఎకబడిందని అన్నారు. 60 ఏండ్లలో కాంగ్రెస్ వారు చేయలేని అభివృద్ధి 9 ఏండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. కండ్లముందున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. వికారాబాద్ అభివృద్ధికై, దశాబ్దాలుగా పరిష్కారం కాని సమస్యలు పరిష్కరించడానికి అలుపెరుగకుండా అసెంబ్లీ లో మీ గొంతునై సమస్యలు లేవనేత్తి కొంతవరకు పరిష్కారం చేయడం జరిగిందన్నారు. మరోసారి ఆశీర్వదిస్తే..మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కమాల్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కమాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వెంకటయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ఆనంద్‌కు ఘన స్వాగతం పలుకుతున్న మదన్‌పల్లి గ్రామ ప్రజలు

# ఘట్‌కేసర్‌లో ఉత్సాహంగా సదర్



ఘట్‌కేసర్‌లో సదర్ ఉత్సవంలో యాదవ సంఘం

**ఘట్‌కేసర్, నవంబర్ 13, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్‌లో సదర్ ఉత్సవం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలోని వాసవీటవర్స్ ఆవరణలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ ముళ్లి పావని జంగయ్యయాదవ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. దీపావళీ పండుగ సందర్భంగా సాయంత్రం యాదవులు సదర్ వేడుకలను జరిపారు. అంతకుముందు యాదవ సంఘం భవనంలో ప్రత్యేక పూజలు చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముళ్లి పావని జంగయ్యయాదవ్, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్, యాదవ స ంఘం అధ్యక్షు లు రాజబోయిన యాదగిరియాదవ్, ప్రధానకార్యదర్శి గాజుల వీరేందర్‌యాదవ్ సంఘం సభ్యులు శ్రీకృష్ణ భగవాన్‌కి పూజలు చేసి సదర్ ఉత్సవాన్ని ప్రారంభిం చారు. దున్నపోతులను అలంకరించి హనుమాన్‌నగర్ నుంచి మున్సిపల్ కార్యాలయం, ఎదులాబాద్‌రోడ్డు మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు ఊరేగించారు. పలు వురు యాదవులు తమ గేదెలను అలంకరించి ఇక్కడ విన్యాసాలతో అత్యుత్తమ ప్రదర్శన చేశారు. గేదెలను నూనెతో మెరిస్తూ, వాటి కొమ్ములను రంగులు వేసి మెడచుట్టూ దండలు, పాదాలకు చీలమండలు, మెడ నుదటిపై గంటలతో సీ-షెల్‌బ్యాండ్‌లె, వాటి కొమ్ములపై నెమలి ఈకలతో అలంకరించారు. ఈకార్యక్రమానికి హాజరైన పలువురు దున్నల విన్యాసాలను తిలకించారు. దాసరి శంకరయ్యయాదవ్ దున్నలతో విన్యాసాలు చేయించి సదర్‌లో పాల్గొన్నారు. సదర్‌లో పాల్గొన్న నాయకులను శాలువాలతో సన్మానించి తలను పగిడి ధరింపచేశారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ బత్తుల నరేశ్‌యాదవ్, మైసమ్మగుట్ట మాజీ చైర్మన్ మామిండ్ల చిత్తారియాదవ్, యాదవ సంఘం నాయకులు దాసరి నర్సింహ్మా, అబ్బసాని అంజయ్యయాదవ్, లంబ రాములు యాదవ్, సత్యనారాయణయాదవ్, పొన్నయ్య యాదవ్, ముత్యాలుయాదవ్, నగేశ్‌యాదవ్, జంగయ్య యా దవ్, కుమార్‌యాదవ్, నర్సింగ్‌రావుయాదవ్, ఆనంద్ యాదవ్, రమేశ్‌యాదవ్, లక్ష్మణ్‌యాదవ్ వీరేందర్ యాదవ్, కృష్ణ యాదవ్, రాజేశ్వర్‌యాదవ్, రాంచందర్ యాదవ్, అశోక్ యాదవ్, మల్లేశ్‌యాదవ్, జగన్ యాదవ్, మానుక కుమార్, గాజుల కృష్ణయాదవ్, లక్ష్మణ్ యాదవ్. కుమారస్వామి, సాయియాదవ్, అశోక్ యాదవ్, ప్రణయ్‌యాదవ్, సాయి పాల్గొన్నారు.



ఘట్‌కేసర్‌లో దున్నతో విన్యాసం చేయిస్తున్న దాసరి శంకరయ్యయాదవ్

# నేటి బాలలే రేపటి పౌరులు

**-కద్మూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం**




పూడూరు మండలం కద్మూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన స్వపరిపాలన దినోత్సవంలో మాట్లాడుతున్న హెచ్ఎం కృష్ణ తదితరులు

**పూడూరు, నవంబర్ 14, ప్రభాతవార్త :** నేటి బాలలే రేపటి పౌరులు అందుకోసం ప్రతి ఒక్కరు తమ జీవితాలను అందంగా తీర్చిదిద్దుకోవాలని ప్రధానోపాధ్యాయులు కృష్ణ పేర్కొన్నారు. మంగళవారం బాలల దినోత్సవం సందర్భంగా పూడూరు మండలం పరిధిలోని కద్మూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు తమ గురుతర బాధ్యలను ఎరుగేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగ పడుతాయన్నారు. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా విద్యను అభ్యసిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. సమాజంలో పెద్దలపట్ల గౌరవంగా మెలిగిన వారికి మంచి గుర్తింపు ఉంటుందని వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల చదువులపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలో మంచి అనుభవమున్న ఉపాధ్యాయులు ఉండడంచేత విద్యార్థులు మెరుగైన విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణించేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. తరగతి గదిలో తమతోటి విద్యార్థులకు విద్యను బోధిస్తున్న సమయంలో వారి నుండి వచ్చిన స్పందన జీవితంలో మరువలేనిదని, ఉపాధ్యాయులగా మారిన పలువురు విద్యార్థులు పేర్కొన్నారు. తమ గురువుల ప్రోత్సాహం వల్లనే తాము ఉపాధ్యాయ వృత్తికి ఉండే విలువల గురించి తెలుసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు రాంప్రసాద్, సునిత, పద్మ, గ్రామ పెద్దలు సయ్యద్ గౌస్, పోచయ్య, తదితరులు పాల్గొనగా, జిల్లా కలెక్టర్‌గా కె సాత్విక్‌గౌడ్, డిఇఓగా వంశీ కృష్ణ, ఎంఇఓగా వర్షిని, ప్రధానోపాధ్యాయులుగా

కె గీతిక, ఉపాధ్యాయులుగా రాంచరణ్, సంధ్య, వర్షిని, వ్యాయామ ఉపాధ్యాయులుగా భరత్, వర్షిత, తరుణ్, అటెండర్‌గా అక్షిత్‌లు విధులను నిర్వహించారు.

# కాంగ్రెస్ గెలుపును ఎవరు ఆపలేరు

**ధారూర్ నవంబరు14, ప్రభాతవార్త :** ఈసారి కాంగ్రెస్ గెలుపును ఎవరు ఆపలేరని వికారాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం ధారూర్ మండల పరిధిలోని దోర్నాల్, అంపల్లి, గురుదొట్ల, పిసిఎం తండా, కుమ్మరిపల్లి, రాజాపూర్, మోమిన్ ఖుర్ద్, గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహాలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి ,ఇందిరమ్మ ఇండ్లు, చేయూత, యువ వికాసం పథకాలపై మొదటి సంతకం చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్క గ్రామానికి 300ఇండ్లు ఇస్తే, ఇప్పటివరకు కెసిఆర్ గ్రామానికి ఒక ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా ప్రజలు గమనించి చేతి గుర్తుకు ఓటు వేసి మళ్లీ ఇందిరమ్మ పాలనను తిరిగి తీసుకురావాలని ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి రఘువీరారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు విజయ భాస్కర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ యూసుఫ్, బాబా ఖాన్, మన్‌సింగ్ ,రాంపూర్ సర్పంచ్ పాండు నాయక్, బిసి సినియర్ నాయకులు బుజ్జయ్య గౌడ్, కిరణ్ కుమార్ రెడ్డి, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం ప్రసాద్

# ముమ్మరంగా ఎక్సైజ్ అధికారుల తనిఖీలు




తనిఖీలు నిర్వహిస్తున్న ఎక్సైజ్ అధికారులు

**కడ్తాల్, నవంబరు 14 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని మైసిగండి మైసమ్మ దేవాలయం పరిసర ప్రాంతాలలో మంగళవారం ఆమన్‌గల్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ బద్యనాథ్ చౌహాన్ తమ సిబ్బందితో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించగా గుర్తు తెలియని వ్యక్తి నుంచి 30 ఓసి బాటిల్స్, 7 రాయల్ స్టాగ్ బాటిల్స్ లభ్యమైనట్లు పేర్కొన్నారు. దీంతో బయటపడ్డ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పేర్కొన్నారు. అనంతరం దేవాలయం పరిసర ప్రాంతాలలో ఉన్న ఫంక్షన్ హాల్స్, గెస్ట్ హౌస్టల్లో తనిఖీలు నిర్వహించి, ఫంక్షన్ హాల్‌లో ఎక్సైజ్ అధికారుల అనుమతులు తీసు కోవాలని సూచిస్తూ పోస్టర్‌ను అంటించారు. అనుమతులు లేకుండా ఎవరైనా ఈవెంట్లు ఏర్పాటు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించా రు. హైదరాబాద్, శ్రీశైలం మీద ఉన్న టోల్‌ప్లాజా వద్ద మంగళవారం రాత్రి ఎక్సైజ్ అధికారులు వాహనాలను ఆపి ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు.

# ఘనంగా బాలల దినోత్సవం

**కడ్తాల్, నవంబరు 14 ప్రభాతవార్త :**

నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని పాఠశాల ఫౌండర్ శేషగిరిరావు అన్నారు. కడ్తా ల్ మండల సమీపంలో ఉన్న ఫార్చ్యూన్ బటర్‌ఫ్లై పాఠశాలలో బాలల దినో త్సవం వేడుకలకు ముఖ్య అతిథిగా పాఠశాల ఫౌండర్ శేషగిరిరావు పాల్గొని మాజీ ప్రధాని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. టీచర్లు అందరు పిల్లల అసెంబ్లీ కార్యక్రమాలు నిర్వ హించారు. పిల్లలకు క్విజ్, నృత్య, పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న పిల్ల లకు పాఠశాల ఫౌండర్ శేషగిరిరావు, కో ఫౌండర్ రమేష్‌బాబు, పాఠశాల ప్రిన్సిపాల్ సంజీవ్ నాంపల్లి, విద్యార్థులకు బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశా రు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



బాలల దినోత్సవంలో చిన్నారులు

## పగిలిన పైప్‌లైన్-వృధాగా తాగునీరు



వృధాగా పారుతున్న తాగు నీరు

**పుల్కల్, నవంబరు 14, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మిన్పూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద జెసిబితో మట్టి కాలువలు తవ్వుతుండగా మంజీరా వాటర్ పైప్‌లైన్ పగిలి పోయింది. పగిలిని పైప్‌లైన్‌కు వెంటనే మరమ్మత్తుల చేయకుండా బాధ్యులు అట్లే వదిలేయడంతోనీరు వృధాగా పారుతోంది. గ్రామంలో తాగునీటి కొరకు అల్లాడుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే పగిలిన పైప్‌లైన్‌కు మరమ్మత్తులు చేసి తాగు నీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు వినతి చేస్తున్నారు.

## కాళిమాత ఆలయంలో గరుకు స్తంభాల ప్రతిష్ఠోత్సవం

**వెల్దుర్తి, నవంబర్ 14 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మన్నెవారి జిలాల్ పూర్ శివారులో గల కాళిక మాత ఆలయంలో మంగళవారం గరుకు స్తంభాల ప్రతిష్ఠోత్సవాన్ని భక్తులు, ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అరుణాచల రుద్రాక్ష మణికంఠ స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామి వారు భక్తులకు ప్రవచనాలు వినిపిం చారు. అలాగే గోదూడకు తొట్టెల కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కాళిక మాత విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యంగా అరుణాచలం ఒక స్వయంభు లింగం అని, ఈ స్వయంభు లింగాన్ని బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు పూజించడం జరిగిందని, ఇక్కడ పూజలు చేస్తే మంచి ఫలితాలు వస్తాయని ఆయన తెలిపారు. అరుణాచలంలో నిత్యాన్నధాన కార్యక్రమాలు చేపడతామని, త్వరలో అన్నదాన ప్రసాద కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. అలాగే అక్కడికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిచారు. ఈ కార్యక్రమంలో ఆయల నిర్వాహకులు విఠల్ స్వామి, సత్యనారాయణ తదితరులు ఉన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విశేష పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

## మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలి

**-సింగూరు జలాల సాధన కమిటీ అధ్యక్షుడు కంచరి బ్రహ్మం**

**అల్లాదుర్గం, నవంబరు 14, ప్రభాతవార్త:** మెదక్ జిల్లాలను రాజన్న సిరిసిల్ల జోన్ నుంచి చార్మినార్ జోన్‌లో కలపాలని సింగూరు జలాల సాధన కమిటీ అధ్యక్షులు కంచరి బ్రహ్మం డిమాండ్ చేశారు. మంగళవారం మెదక్‌లోని కలెక్టర్ కార్యాలయంలో ఈమేరకు వినతిపత్రం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లా సిరిసిల్ల జోన్‌లో ఉండటంతో నిరుద్యోగులకు, ప్రభుత్వ ఉద్యోగులకు అన్యాయం, నష్టం వాటిల్లుతోందన్నారు. రాష్ట్ర రాజదాని హైద్రాబాద్‌కు సరిహద్దుల్లో ఉన్నందున జిల్లాను చార్మినార్ జోన్‌లో కలిపితే అందరికి ప్రయోజనం చేరుకూరుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల ఎంపికలో ప్రస్తుత సిరిసిల్ల జోన్‌లో కాంపిటీషన్ అధికంగా ఉందని, ఫలితంగా విద్యార్థులు కష్టనష్టాలకు లోనవుతున్నారన్నారు. జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలని ఆయన డిమాండ్ చేశారు. మెదక్‌లో నిర్వహించ బోయే బిఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలిపే విధంగా ఆపధర్మ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌ఆవు ప్రకటన చేయాలన్నారు.



ఎంసిఎంసిసెంటర్‌ను పరిశీలిస్తున్న జిల్లా సాధారణ, వ్యయపరిశీలకులు

### ఎంసిఎంసి మీడియా సెంటర్‌ను పరిశీలించిన
## జిల్లా సాధారణ, వ్యయ, పోలీసు పరిశీలకులు

**మెదక్ అర్బన్, నవంబర్ 14 ప్రభాతవార్త:** సాధారణ ఎన్నికలు 2023 ఎన్నికల నియమావళిలో భాగంగా మంగళవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ ఆఫ్ మోనిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) మీడియా సెంటర్‌ను జిల్లా సాధారణ పరిశీలకుడు పృథ్వీరాజ్ బీపీ, వ్యయ పరిశీలకుడు సంజయ్‌కుమార్, పోలీసు పరిశీలకుడు సంతోష్‌కుమార్ తుకారాంలు పరిశీలించారు. వారి వెంట జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాజర్షిషా, జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, రమేష్‌లు ఉన్నారు. జిల్లాలో చెక్‌పోస్టుల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల రికార్డింగ్ పనితీరును పరిశీలించారు. సీవిజిల్‌లో వచ్చిన ఫిర్యాదులు, వాటి పరిష్కారాలు, ఎస్ఎస్‌టీ, ఎఫ్ఎస్‌టీ టీమ్ పనితీరు, మీడియాలలో వచ్చే వార్తలు, పేడ్ న్యూస్, పత్రికా ప్రకటనలు, ఎలక్ట్రానిక్ మీడియా రికార్డింగ్ పనితీరును జిల్లా ఎన్నికల అధికారి వివరించారు. అనంతరం కలెక్టర్ నియోజకవర్గంలో ఉన్న బ్యాంక్ అకౌంట్ సమాచారం, ఒకేసారి పెద్దమొత్తంలో డబ్బు జమైన వారి అకౌంట్ సమాచారం, వాటి వివరాలు, జీఎస్టీ అకౌంట్‌ల వివరాలు, ఇప్పటి వరకు సీజ్ అయిన డబ్బు, మద్యం, నమోదు అయిన కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మెదక్‌లో సిఎం ప్రజా ఆశీర్వాద సభ



సభ ఏర్పాట్ల దృశ్యం

**మెదక్ అర్బన్, నవంబర్ 14 ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలోని సీఎస్ఐ మైదానంలో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభకు సిఎం కేసీఆర్ హాజరైప్రసంగించనున్నట్లు ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 2 గంటల వరకు నియోజకవర్గంలోని ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, సర్పంచులు, మున్సిపల్ చైర్మన్‌లు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్దఎత్తున తరలి రావాలని కోరారు.

## కలెక్టరేట్‌లో మెటీరియల్ రూంల పరిశీలన

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**



కలెక్టరేట్‌లో మెటీరియల్ రూంలను పరిశీలిస్తున్న కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్‌జీవన్‌పాటిల్

శాసనసభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ కలెక్టరేట్‌లో మెటీరియల్ రూంలను పరిశీలించారు. ఈవీఎం మిషన్లలో వాడే బ్యాటరీలు, పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోదారుల సంబంధించి పలు పరికరాలు, అలాగే జిల్లాలో కొత్తగా దాదాపు 28 వేల ఓటరు కార్డులు ప్యాకింగ్ ప్రక్రియ వేగవంతం చేసి అయా అభ్యర్థికి ఓటరు కార్డు పోస్టు ద్వారా అందివ్వాలని అదేశించారు. అధికారులు ఈ ప్రక్రియలో అలసత్వం ప్రదర్శించకుండా అయా శాఖల సిబ్బందితో ప్యాకింగ్ ప్ర క్రియను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ఎలక్షన్ సూపరింటెండెంట్ రామేశ్వర్,కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రహమాన్ తదితరులు ఉన్నారు.

### కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి
**పౌర సరఫరాల కమిషనర్ అనిల్‌కుమార్**



ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తున్న దృశ్యం

**సిద్ధిపేట అర్బన్, నవంబర్ 14, ప్రభాతవార్త :** సిద్ధిపేట మున్సిపాలిటీ పరిధిలోని రంగాధంపల్లిలో మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పౌర సరఫరాల కమిషనర్ అనిల్‌కుమార్ పరిశీలించారు. రైతులతో కొనుగోళ్లు, వసతులపై అరా తీశారు. కేంద్రంలో గల వేయింగ్ స్కేల్ పనితీరును పరిశీలించారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులకు ఇబ్బందలు కలగకుండా కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలన్నారు. ఎప్పటికప్పుడు లారీలను అందుబాటులో ఉంచాలన్నారు. వరి ధాన్యం కొనుగోలులో ఎలాంటి నిర్లక్ష్యం చేయొద్దన్నారు.

## జిల్లాలో విస్తృత వాహనాల తనిఖీలు

**మెదక్ అర్బన్, నవంబర్ 14 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీల్లో భాగంగా మంగళవారం హవవేళిఘనపూర్ పోలీస్ స్టేషన్ పరిధి పోచమ్మరాల్ చెక్‌పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేయగా ఆధారాలు లేని డబ్బు 51,500 సీజ్ చేయడం జరిగింది.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**సంగారెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్**

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబరు 14, ప్రభాతవార్త:**



అధికారులకు సూచనలు చేస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతంచేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సూచించారు.సంగారెడ్డిలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టర్‌లతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ రైస్ మిల్లర్లు నిర్ణీత గడువులోగా కస్టం మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) డెవివరీ పూర్తి చేయాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన ఏ రోజుకు ఆ రోజే ట్యాబ్ ఎంట్రీ చేయాలని డిసిఓ, డిఆర్‌డిఓలకు సూచించారు. నాణ్యత ప్రమాణాలకు లోబడి ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. 26 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఈ పాటికే కొనుగోలు చేయడం పూర్తయిందని గుర్తు చేశారు. ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టర్లు కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు అడిగిన వెంటనే వాహనాలను తరలించాలి సూచించారు. మిల్లర్లు మిల్లుకు వచ్చిన ధాన్యంను వెంట వెంటనే దింపుకోవాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మాధవి, డిసిఓ ప్రసాద్, వ్యవసాయ శాఖ జేడి నరసింహారావు, డిఎస్ఓ వనజాత, సివిల్ సప్లై డిఎం సుగుణ బాయి, ఏఈడి సూర్యారావు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



న్యాల్‌కల్ పిహెచ్‌సిని తనిఖీ చేస్తున్న డిఎంఅండ్‌హెచ్ఓ గాయత్రీదేవి

### పిహెచ్‌సిలను సందర్శించిన డిఎంహెచ్‌ఓ

**న్యాల్‌కల్, నవంబరు 14, ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు మిర్జాపూర్(బి) గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్యాధికారి డాక్టర్ గాయత్రిదేవి మంగళవారం సందర్శించారు. ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా ప్రోగ్రాంను గాయత్రీ దేవి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు, సిబ్బందికి ఆమె పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో న్యాల్‌కల్ ఆసుపత్రి డాక్టర్ గణపతి, సూపర్‌వైజర్ మార్త, సిహెచ్ఓ మొగులయ్య, మిర్జాపూర్(బి) ఆసుపత్రి డాక్టర్ నృపెన్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

### కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**-రైతులకు ఎంపిడిఓ శంకర్ సూచన**



గడి పెద్దాపూర్‌లో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబిస్తున్న ఎంపిడిఓ శంకర్

**అల్లాదుర్గం, నవంబరు 14, ప్రభాతవార్త:** ధాన్యాన్ని రైతులు దళారులకు అమ్ముకుని ఆర్థికంగా నష్టాలకు గురికావద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుని లబ్ధిపొందాలని ఎంపిడిఓ శంకర్ సూచించారు. మంగళవారం మండలంలోని గడిపెద్దాపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఎంపిడిఓ ప్రారంభించారు. కొనుగోల కేంద్రాలకు వచ్చే రైతులకు బాధ్యులు ఇబ్బందులు కల్గకుంగా చూడాలన్నారు. కార్యక్రమంలో ఐకెపి ఏపిఎన్ నాగరాజు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

### కొడపాక నాయకుల బైండోవర్

**పాపన్నపేట, నవంబరు 14, ప్రభాతవార్త:** ఎన్నికలను పురస్కరించుకుని ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేందుకు ప్రధాన పార్టీలకు చెందిన నాయకులను అధికారులు బైండోవర్ చేస్తున్నారు. మండల పరిధిలోని కొడుపాక గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పంతుల భూమన్న, నాయకులు అప్సర్, నర్సింలు, మల్లపేంట సర్పంచ్ బాపురెడ్డిలను పోలీసులు మంగళవారం డిప్యూటీ తహసీల్దార్ ముందు బైండోవర్ చేశారు. మండలంలో 14మంది నాయకులను పోలీసులు బైండోవర్ చేసినట్లు తెలుస్తోంది. బైండోవర్ అయిన వారిలో పోలీసు కేసులు లేని వారు సైతం ఉండటంతో నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



కొడుపాక నాయకులను బైండోవర్ చేస్తున్న దృశ్యం

### గజ్వేల్‌లో 28, హుస్నాబాద్‌లో ఒకరు
## నామినేషన్లు ఉపసంహరించుకున్న స్వతంత్ర అభ్యర్థులు

**నేటితో ముగియనున్న ఉపసంహరణ గడువు**

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

నామినేషన్ల ఉపసంహరణలో భాగంగా మంగళవారం జిల్లాలోని గజ్వేల్, హుస్నాబాద్ నియోజకవర్గాలలో స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేసిన కొందరూ తమ తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో ప్రధాన పార్టీల అభ్యర్థులతో కలిసి 127 మంది నామినేషన్లు దాఖలు చేయగా అందులో 13 మంది నామినేషన్లు తిరస్కరణకు గురికాగా 114 మంది మిగిలారు. దీంతో ఉపసంహరణలో భాగంగా మొదటి రోజు 28 మంది స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకోగా 86 మంది మిగిలారు. కాగా హుస్నాబాద్‌లో 36 మందికిగానూ స్వతంత్రఅభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ఒకరు తమ నామినేషన్ ఉపసంహరించుకున్నారు. దీంతో హుస్నాబాద్‌లో 35 మంది ఉన్నారు. సిద్దిపేటలో 37, దుబ్బాకలో 22 మంది ఉండగా ఒక్కరూ నామినేషన్ ఉపసంహరించుకోలేదు. నేడు నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు ఉండడంతో ఎంత మంది తప్పుకుంటారో వేచి చూద్దాం మరి.

### పోలీసుల ఫ్లాగ్‌మార్చ్



పోలీస్ బలగాల ఫ్లాగ్‌మార్చ్ దృశ్యం

**హుస్నాబాద్ రూరల్, నవంబరు 14, ప్రభాతవార్త :** ఓటు హక్కును నిర్భయంగా వేసేందుకు ఉపకరించేలా మంగళవారం హుస్నాబాద్ సిఐ ఎర్రల కిరణ్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ మండలంలోని మడధ, రాములపల్లి, ఉమ్మాపూర్ గ్రామాలలో హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్, పోలీస్ స్పెషల్ బెటాలియన్‌తో కలసి ఫ్లాగ్‌మార్చ్‌ను నిర్వహించాయి. ఈ సందర్భంగా గ్రామాలలోని వీధుల్లో పోలీస్‌బలగాలు సంచరించాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఓటు విషయంలో ప్రజలను ఎవరైనా వేదింపులకు గురిచేస్తే వెంటనే 100,8712667100కు లేదా భారత ఎన్నికలసంఘం ప్రవేశపెట్టిన సివిజిల్‌యాప్‌తోపాటు టోల్‌ఫ్రీనంబర్ 1950 నంబర్ల ద్వార సమాచారం అందించాలన్నారు. మార్చ్‌లో పోలీస్ బలగాలు పాల్గొన్నాయి.

### పొడిచన్‌పల్లి పాఠశాలలో మాక్ పోలింగ్

**పాపన్నపేట, నవంబరు 14, ప్రభాతవార్త:** పొడిచన్‌పల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో మంగళవారం మాక్‌పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఓటు ఆవశ్యకత, ఎన్నికల విధానంపై ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. ఎన్నికల నామినేషన్, పోలింగ్ విషయమై ఈవీఎంలపై విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు ప్రయోగాత్మకంగా ఓటింటి నిర్వహించారు. ఓటింగ్ కార్యక్రమంలో 145మంది విద్యార్థులు పాల్గొన్నారు. 5గురు విద్యార్థులు ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీచేయగా ఎన్నికల గుర్తును కేటాయించారు. పోలింగ్ నిర్వహించి కౌటింగ్ నిర్వహించి గెలుపొందిన అభ్యర్థికి శుభాకాంక్షలు తెలిపారు. మాక్‌పోలింగ్ సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు డాక్టర్ బి దేవయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యాయులు కే కిషన్, జి భవాని, నరపసాద్, ఎ వెంకటేశం, డి గన్ను, కె శ్రీలక్ష్మి, డి వరి, జి శ్రీనివాస్, అమీనా బేగం, పాషా తదితరులు పాల్గొన్నారు.



పొడిచన్‌పల్లిలో మాక్‌పోలింగ్‌లో పాల్గొన్న విద్యార్థులు

# బుజ్జగింపులకు తెర లేపిన నాయకులు

**◆ ముగిసిన నామినేషన్ల పరిశీలన ◆ నేడు ఉపసంహరణకు తుది గడువు ◆ బరిలో ఉండేదెవరో పోయేది ఎవరో**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల ఘట్టంతో పాటు పరిశీలన కార్యక్రమం పూర్తి కావడంతో ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు బుజ్జగింపులకు తెర లేపారు. జిల్లాలో ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులతోపాటు వివిధ గుర్తింపుపొందిన రాజకీయ పార్టీల నుంచి పలువురు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు దాఖాలు చేశారు. ఈనెల 15న నామినేషన్ల ఉపసంహరణకు చివరి గడువు ఉండడంతో స్వతంత్రులుగా నామినేషన్లు దాఖలు చేసిన వారిని ఉపసంహరించుకునేలా ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు తంటాలు పడుతున్నట్లు తెలుస్తుంది. సిద్దిపేటలో 39 మంది నామినేషన్లు దాఖాలు చేయగా 2 నామినేషన్లు తిరస్కరణకుగురికాగా 37 నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు ఎన్నికల అధికారులు గుర్తించారు. దుబ్బాకలో 22 నామినేషన్లు దాఖలు కాగా 7 నామినేషన్లు తిరస్కరణకు గురికాగా 15 మంది నామినేషన్లకు అధికారులు ఒకే చెప్పారు. హుస్నాబాద్‌లో 36 నామినేషన్లు దాఖలు కాగా 2 నామినేషన్లు తిరస్కరించారు. దీంతో 34 మంది నామినేషన్లుకు ఒకే చెప్పారు. గజ్వేల్ 127 మందికి పైగా నామినేషన్లు దాఖలు చేయగా పరిశీలన 13 మంది నామినేషన్ల తిర స్కరించారు. దీంతో 114 మంది నామినేషన్లను అధికారులు సక్రమంగా ఉన్నట్లు గుర్తించారు. నామినేషన్ల పరిశీలన పూర్తి కావడంతో ఇక ఉపసంహరణ గడువు నాటితో ముగిస్తుండడంతో స్వతంత్రులుగా నామినేషన్లు దాఖలు చేసిన వారిని పోటీ నుంచి తప్పించి తమవైపు మలుపుకోవడానికి ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులతోపాటు నాయకులు బుజ్జగింపులు చేస్తు న్నట్లు తెలుస్తుంది. నయానో బయానో ఇచ్చి ఎలాగైన పోటీ నుంచి తప్పించడానికి నాయకులు నానా పాట్లు పడుతున్నట్లు సమాచారం. జిల్లాలో సిఎం కెసిఆర్ పోటీ చేస్తున్న గజ్వేల్ నియోజకవర్గం నుంచి 127 మంది నామినేషన్లు దాఖలు చేయగా పరిశీలనలో 13 నామినేషన్లు తిరస్కరణకు గురికాగా 114 నామినేషన్లు గుర్తించారు.

జిల్లాలో గతంలో ఎన్నడూ లేనివిధంగా సిఎం పోటీచేస్తున్న గజ్వేల్‌నుంచి పెద్దఎత్తున్న నామినేషన్లు దాఖలు కావడం చర్చనీయంశంగా మారింది. గజ్వేల్‌లో భూ, ధరణి బాధితులు, అమరవీరుల కుటుంబ సభ్యులు, నిరుద్యోగులు స్వతంత్రులుగా నామినేషన్లు దాఖలు చేశారు. దీంతో ఎలాగైనా భూ, ధరణి, అమరవీరుల కుటుంబ సభ్యులను నామినేషన్లు ఉపసంహరించుకోవడానికి బుజ్జగింపులు చేస్తున్నట్లు సమాచారం.

అలాగే హుస్నాబాద్, సిద్దిపేట, దుబ్బాకలో సైతం స్వతంత్రులను ఉపసంహరించుకునేలా ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు బుజ్జగింపులు చేస్తున్నట్లు తెలుస్తుంది. మరి ఎవరూ ఉపసంహరించుకుంటారో ఎవరూ బరిలో ఉంటారో వేచి చూద్దాం మరి.



చెక్‌పోస్టు సిబ్బందితో మాట్లాడుతున్న అడిషనల్ డిసిపి మల్లారెడ్డి

### ప్రశాంత వాతావరణంలో
## ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలి

**అడిషనల్ డిసిపి, ఎల్‌వో మల్లారెడ్డి**

**అక్కన్నపేట, నవంబరు 14, ప్రభాతవార్త :** జిల్లాలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు కావాల్సిన ఏర్పాట్లను పూర్తిచేశామని అడిషనల్ డిసిపి, ఎల్‌వో మల్లారెడ్డి అన్నారు. మంగళవారం అక్కన్నపేట శివారులో ఏర్పాటుచేసిన చెక్‌పోస్టును ఆయన సందర్శించి పరిశీలించారు. పోలీస్ కమిషనర్ శ్వేతరెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో 12 చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామన్నారు.ఎన్నికల నియమావళి ప్రకారం ఎవరైనా అక్రమంగా నగదు, మద్యంతో పాటు ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేవాటిని తరలిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రతీ ఒక్కరు సహకరించాలని కోరారు. చెక్‌పోస్ట్‌లో విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ 24 గంటలు విధులు నిర్వహించాలన్నారు. ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయాలన్నారు. సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్ నియో జకవర్గాలలో ఎలాంటి సంఘటన జరిగినా వెంటనే 8712667309 నంబర్‌కు సమాచారం అందించవచ్చన్నారు. కార్యక్రమంలో చెక్‌పోస్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి

**-అధికారులతో జిల్లా జనరల్ అబ్జర్వర్ పవన్‌కుమార్**



ఎన్నికల అధికారులకు సూచనలు చేస్తున్న పవన్‌కుమార్

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబరు 14, ప్రభాతవార్త:** ఈ నెల 30వ తేదీన కొనసాగే శాసన సభ ఎన్నికల ప్రశాంత వాతావరణంలో జరిగేలా, ఓటర్లు స్వేచ్ఛాయుతంగా ఓటును సద్వినియోగం చేసుకునేలా రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని జిల్లా జనరల్ అబ్జార్వర్ పవన్ కుమార్ సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో జిల్లాకు కేటాయించిన ఎన్నికల జనరల్ అబ్జర్వర్, ఖర్చుల అబ్జర్వర్, పోలీసు అబ్జర్వర్, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్‌లతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా పవన్‌కుమార్ మాట్లాడుతూ నాయకులకు, అధికారులకు ఎలాంటి సందేమాలు ఉన్నా నివృతి చేసుకోవాలన్నారు. పలువురు నాయకులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుపోయి నివృత్తి చేసుకున్నారు.కార్యక్రమంలో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు దీపక్ సింగ్లా, పవన్‌కుమార్, వ్యయ పరిశీలకులు నాజీం జైఖాన్, కేపి జయకర్, కే విజయ్ కృష్ణ వెలాన్, పోలీస్ అబ్జార్వర్ దయాల్ గంగ్వార్, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ నగేష్, ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.


## ఎన్నికల ఫిర్యాదులను నేరుగా తెలియజేయండి

**ఎన్నికల అబ్జర్వర్ సాధారణ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ నజీమ్ జై ఖాన్**

**పటాన్‌చెరు, నవంబర్ 14, ప్రభాతవార్త:** అసెంబ్లీ సాధారణ ఎన్నికల దృష్ట్యా పటాన్‌చెరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఫిర్యాదులు ఎవైన ఉన్నట్లైతే తన దృష్టికి తిసుకురావాలని సాధారణ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ నజీమ్ జై ఖాన్, ఐఎఎస్ మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఉల్లంఘనలు, ఫిర్యాదులు ఏవైనా ఉన్నట్లైతే ప్రజలు, ప్రజాప్రతినిధుల ఫోన్ నెంబర్ 8143658070లో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ప్రతి రోజు ఉదయం 10 గంటల నుండి 11 గంటల మధ్య భానూర్, బీడీఎల్ మంజీరా గెస్ట్ హౌజ్‌లో తనను నేరుగా కలిసి ఫిర్యాదు చేయవచ్చని ఆయన తెలిపారు.

### స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన ఎన్నికల అధికారి శరత్

**పటాన్‌చెరు, నవంబర్ 14,ప్రభాతవార్త:** పటాన్‌చెరు నియోజకవర్గం రుద్రారంలోని గీతం యూనివర్సిటీ స్ట్రాంగ్ రుమ్‌లను పరిశీలించిన ఎన్నికల సాధారణ పరిశీలకులతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శరత్. జిల్లా ఎస్పీ రూపేష్ ఐదు నియోజకవర్గాల స్ట్రాంగ్ రూమ్‌లను కౌంటింగ్ హాల్‌లను పరిశీలించారు. ఈ సమావేశంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు దీపక్ సంగ్లా, పవన్ కుమార్, వ్యయ పరిశీలకులు నాజీమ్, జై ఖాన్, పోలీస్ అబ్జర్వర్ దయాల్ గంగ్వార్, ఎస్పీ రూపేష్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



గీతం యునివర్సిటీ స్ట్రాంగ్ రుమ్‌లను పరిశీలిస్తున్న శరత్

## బైక్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

**ఇద్దరి మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు**

**అల్లాదుర్గం, నవంబరు 14, ప్రభాతవార్త:**

ఆర్టీసి బస్సు డ్రైవర్ నిర్లక్షానికి ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఇందుకు సంబంధించి పోలీసులు, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం... మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం రాంపూర్ గ్రామం వద్ద మండల పరిధిలోని సీతానగర్ గ్రామానికి చెందిన విజయ్‌కుమార్(14), సాయి కుమార్(13), అజయ్ కలిసి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా అల్లాదుర్గం నుంచి పిట్లంకు వెళుతున్న ఆర్టీసీ బస్సు అతివేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. వంతెనల వద్ద వేగ నియంత్రణకు కట్టలు పెద్దగా లేకపోవడంతో బస్సు వేగంగా వచ్చినట్లు పేర్కొంటున్నారు. ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

